www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 8 ఫిబ్రవరి 2024

5

అన్నమయ్య

ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టాలి

టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్‌ది ప్రభుత్వ హత్య - సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లా కె.వి.పల్లె మండలం ఎంపిపల్లి గ్రామం వద్ద ఎర్రచందనం స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ గణేష్‌ను కారుతో ఢీకొట్టి చంపడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. ఈ మేరకు బుధవారం అయన ఒక ప్రకటన విడుదల చేశారు. కెవి పల్లిలో జరిగిన హత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యని ఈ హత్యను తీవ్రంగా ఖండించారు. ఘటనకు కారకుల్కైన వారిని వెంటనే అరెస్టు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎర్రచందనం స్మగ్లర్లు కొంతకాలంగా పేట్రేగిపోతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం గర్హనీయమన్నారు. ప్రస్తుత నిర్లక్ష్యం కారణంగా కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని, అతని కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నిరాశే!

ఉక్కు పరిశ్రమ ఊసే లేదు - వైఎస్ఆర్ ఇఎంసి ప్రస్తావన

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

2024-25 ఓటాన్ బడ్జెట్ తీవ్ర నిరాశను కలిగించింది. జిల్లా ప్రగతికి కీలక రంగాలైన నీటి పారుదల, వ్యవసాయం, పారిశ్రామిక, సేవల రంగాల పురోభివృద్ధికి అవసరమైన కేటాయింపుల్లో స్పష్టత కొరవడింది. జిల్లా జీవనాడిగా పరిగణ పొందిన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, దాని పురోగతికి సంబంధించి ఎటువంటి ప్రస్తావన చేయకపోవడం విస్మయాన్ని కలిగించింది. వైఎస్ఆర్ ఎలక్ట్రానిక్ క్లస్టర్‌లో పరిశ్రమల ఏర్పాటుకు మౌలిక సదుపాయాల కల్పన విస్మరించింది. వ్యవసాయం, సాగునీటిపారుదల, పారిశ్రామిక రంగాలకు మూడు, నాలుగు నెలల వ్యయానికి సంబం ధించిన కీలక రంగాలకు చేయాల్సిన వ్యయాల్ని సైతం నిర్లక్ష్యం చేసినట్లు కనిపిస్తోంది.

రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బుధవారం రూ.2,86,389 కోట్లతో 2024-25 ఓటాన్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. జిల్లాకు సంబంధించిన కేటాయింపులను పరిశీలిస్తే తీవ్ర నిరుత్సాహాన్ని కలిగించింది. సాగునీటిరంగ కేటాయింపుల ప్రస్తావన సైతం చేయలేదు. కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలతో ముడిపడిన జిఎన్ఎస్ఎస్, హెచ్ఎన్ఎస్, కెసికెనాల్ కేటాయింపులు చేయకపోవడం ఆందోళన కలిగించింది. మూడు, నాలుగు నెలల స్వల్పకాలిక ఓటాన్ బడ్జెటే అయినప్పటికీ ప్రాధాన్య, ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులకు కేటాయింపుల ప్రస్తావన లేదు. గత బడ్జెట్‌లో జిఎన్ఎస్ఎస్‌కు రూ.855.35 కోట్లు, పిబిసికి రూ.106.59 కోట్లు, హెచ్ఎన్ఎస్‌కు రూ.122.69 కోట్లు, వెలిగల్లుకు రూ.1.5 కోట్లు, చెయ్యేరుకు రూ.20 లక్షలు కేటాయింపులు చేసిన సంగతి తెలిసిందే. 2023-24 బడ్జెట్‌లో రూ.1542.17 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఏమేరకు కేటాయించారనే విషయంపై స్పష్టత లేకుండా పోయింది. గత బడ్జెట్‌లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు రూ.2,200 కోట్లు కేటాయించగా ప్రస్తుత బడ్జెట్‌లో ఉక్కు పరిశ్రమ ప్రస్తావనే చేయలేదు. గతేడాది వైఎస్ఆర్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లో ఆల్‌డిక్సన్ పరిశ్రమ ప్రారంభోత్సవం సమయంలో కుదర్చుకున్న రూ.450 కోట్లతో ఎంఒయును ప్రస్తావించడంతో సరిపెట్టింది. గత బడ్జెట్‌లో పులివెందుల అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ, పులివెందుల్లో వెటర్నరీ బయోలాజికల్ ఇన్స్టిట్యూట్‌లో ముర్రాజాతి గేదెల ఉత్పత్తికి శ్రీకారం చుట్టింది. యోగి వేమన యూని వర్శిటీకి రూ.32.83 కోట్లు, సిపిబ్రౌన్‌కు రూ.10 లక్షలు, చొప్పున కేటాయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత బడ్జెట్‌లో ఆర్కిటెక్చర్ యూనివర్శిటీ ఏర్పాట్లు చేస్తున్నామనే పాత ప్రస్తావనను వల్లెవేశారు. ఉమ్మడి జిల్లాలోని 4.80 లక్షల మంది రైతులకు రూ.33,300 కోట్లతో వైఎస్ఆర్ రైతు భరోసా, రూ.1835 కోట్లతో సున్నా వడ్డీ పథకం కింద లబ్ధి పొందనున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్నమయ్య, పింఛా, ఎల్ఎస్‌పి, కుందూ-పెన్నా, కాలేటివాగు ఎత్తిపోతల పథకాల పనులకు సంబంధించిన కేటాయింపుల ప్రస్తావన చేయలేదు.

పోలింగ్ కేంద్రాల నిర్వహణలో

సమస్యలు తలెత్తకుండా చూడాలి : కలెక్టర్

ప్రజాశక్తి-పీలేరు

పోలింగ్ కేంద్రాల నిర్వహణలో ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా చూడాలని కలెక్టర్ అభిషిక్త్‌కిషోర్ తెలిపారు. బుధవారం పీలేరులోని కోటపల్లి మండల పరిషత్ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన లేఅవుట్ ప్రకారం అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బందిలోనూ ఖాళీలు లేకుండా చూసుకోవాలని ఆర్డిఓ రంగస్వామి, తహశీల్దారు మహబూబాషలను ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల నిర్వహణపై బిఎల్ఓలను పలు ప్రశ్నలు అడిగి, పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులలో బిఎల్ఓల పాత్ర చాలా ముఖ్యమైందని, పోలింగ్ సరళి పూర్తి అయ్యేంతవరకు వారే కీలక పాత్ర పోషిస్తారన్నారు. పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే పాఠశాలల్లో విద్యుత్తు, తదితర సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఏర్పాటు చేయబోయే బేరి కేడింగ్‌పై పోలీసు సిబ్బందిని పలు ప్రశ్నలు అడిగారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు. అనంతరం ఆర్డిఓ రంగస్వామి, పీలేరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి తహశీల్దారుకు, సెక్టోరల్ అధికారులకు, బిఎల్ఓలకు తగు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, పీలేరు మండల తహశీల్దార్ మహబూబ్ బాష, సర్వేయర్లు, సెక్టోరల్ అధికారులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

పీలేరులో పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేస్తున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : 'సిటు'

విజయవాడకు వెళ్లకుండా సిఐటియు నాయకులను అడ్డుకున్న పోలీసు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు అన్నారు. ఆశావర్కర్లు ఈ నెల 8వ తేదీన చేపట్టిన చలో విజయవాడ కార్యాక్రమానికి వెళుతున్న తనతోపాటు సిఐటియు ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు, మాధవయ్య, ఆశా వర్కర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మెహరున్నీసాను అరెస్టు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. తమ హక్కులను పరిష్కరించాలని ఆశా వర్కర్లు శాంతి యుతంగా ధర్నా కోసం వెళుండగా జిల్లాలోని గాలివీడు, గుర్రంకొండ, మదనపల్లె, నందలూరు ఎక్కడికక్కడ బస్టాండ్ రైల్వేస్టేషన్‌ల దగ్గర ఇండ్ల దగ్గరకు వెళ్లి ప్రభుత్వం పోలీసుల చేత అక్రమంగా అరెస్టు చేయించడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. జీతాలు పెంచకుండా రెగ్యులర్ చేయకుండా పనిభారం పెంచి తీవ్ర మానసిక వేతనాలకు గురి చేస్తున్న ప్రభుత్వానికి రానున్న కాలంలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు.

భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

- కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరెడ్డి

మాట్లాడుతున్న కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి.రాఘవరెడ్డి

ప్రజాశక్తి - కడప

భూ హక్కు చట్టం 2022ను తక్షణం రద్దు చేయాలని, ఈ నెల 24వ తేదీ వరకు న్యాయవాదులు విధులు బహిష్కరించాలని కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి.రాఘవరెడ్డి అన్నారు. బుధవారం కడప జిల్లా కోర్టులోని కడప బార్ అసోసియేషన్ సమావేశ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ చట్టం వల్ల ప్రజల స్థిరాస్తి హక్కులకు భంగం వాటిల్లుతుందని సమావేశంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా ఆస్తి హక్కులను నిర్ణయించే అధికారాన్ని సివిల్ కోర్టు పరిధి నుంచి తీసేసి రెవెన్యూ అధికారులను ట్రిబునల్ చైర్మన్‌గా పెట్టి వారికి అప్పగిస్తారన్నారు. ఈ ట్రిబునల్‌కు సివిల్ ప్రొసీజర్ కోడ్, ఎవిడెన్స్ యాక్ట్, స్పెసిఫిక్ రిలీఫ్ యాక్ట్, లిమిటేషన్ యాక్ట్ లతో సంబంధం లేకుండా కేవలం సహజ సూత్రాల ఆధారంగా టైటిల్ డిసైడ్ చేస్తారన్నారు. ఈ సహజ న్యాయ సూత్రాలకు సంబంధించి ఇంతవరకు ఎటువంటి చట్టాలు రూపొందించలేదన్నారు. ట్రిబునల్ వ్యవస్థ ద్వారా ప్రజల ఆస్తి హక్కులు పెత్తందారులు, రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీల నాయకుల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. దీంతో వారి చేతుల్లో ఈ యాప్ పూర్తిగా దుర్వినియోగం అవుతుందన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఈ చట్టంపై పునరాలవచన చేసి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వివిధ రూపాల్లో ఆందోళనలు ఉద ృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కడప బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.ఎస్.బాలసుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి వై.టి.జె.కెనడీ, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఒపిఎస్ అమలుకు పోస్టుకార్డు ఉద్యమం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పాత పెన్షన్ పునరుద్ధరణ అంశాన్ని రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో చేర్చాలని యుటిఎఫ్ నాయకులు పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. గత ఎన్నికల్లో ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి, ఒపిఎస్‌పై తమ వైఖరి ప్రకటించాలని తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, షర్మిలలకు బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉత్తరాలు రాసి పోస్టు బాక్స్‌లో వేశారు. స్పష్టమైన హామీ ఇచ్చే వారికి మాత్రమే రాబోయే ఎన్నికల్లో ఉపాధ్యాయ, ఉద్యోగుల కుటుంబాల ఓట్లు వేయాలని నిర్ణయిం చుకున్నామని ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు తెలిపారు. అలక్ష్యం చేయకుండా ఆయా పార్టీల అధినేతలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్, పెనగలూరు మండల అధ్యక్షులు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి నరసింహారావు, కోశాధికారి మాధవ మూర్తి, జిల్లా కౌన్సిలర్లు చెన్నయ్య, మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అన్వర్ బాషా, సుదర్శన్, మహేంద్ర, ప్రమీల, శ్రీవాణి, పరిమళ, శివ, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టు డబ్బాలో ఉత్తరాలు వేస్తున్న ఉపాధ్యాయులు

జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బిఎస్‌పి నాయకులు

శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి : బిఎస్‌పి

ప్రజాశక్తి-రాయచోటి

మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డులోని ఎగువ అబ్బవరం హరిజనవాడకు శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని బుధవారం జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్‌కి బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు యుగంధర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల నుండి దాదాపు 150 కుటుంబాల పైన నివసిస్తున్న ఈ దళితవాడకు శ్మశాన వాటిక లేకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఊరిలో ఎవరైనా చనిపోతే వారికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించి పూడ్చడానికి కూడా స్థలం లేని దౌర్భాగ్యస్థితిలో గ్రామ ప్రజలు ఉన్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఏమాత్రం దళితుల బతుకుల మాత్రం మారడం లేదన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్ర తినిధులు స్పందించి తక్షణం శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాల్ల శ్రీనివాసులు, గ్రామ ప్రజలు నాగేశ్వర్, నరసింహులు, దేవేంద్ర,రాజేంద్ర, మహేష్ రవితేజ, విజయ్ కుమార్, ఆంజనేయులు, నాగార్జున, మల్లికార్జున, సాయి పాల్గొన్నారు.

యువతులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- నారీశక్తి అవార్డు గ్రహీత రాధాదేవి

ప్రజాశక్తి-పీలేరు

యువతులు అవకాశాలను అందిపుచ్చుకుని అగ్రస్థానానికి చేరుకోవాలని నారీశక్తి అవార్డు గ్రహీత రాధాదేవి తెలిపారు. బుధవారం స్థానిక సిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ లావణ్య అధ్యక్షతన మహిళా సాధికారతపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాధాదేవి మాట్లాడుతూ చదువుకున్న యువతులు తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకుని, ఆ రంగంలో అవరోధాలను అధిగమించి, అగ్రస్థానం చేరుకుంటే, మరి కొంతమందికి మార్గదర్శకులవుతారన్నారు. ఎప్పుడు కూడా తాము తక్కువ అనే భావనను మనస్సులో రానీయకుండా ముందుకు దూసుకు వెళ్ళాలన్నారు. ఇప్పటికే జనాభాలో సగమున్న మహిళలు అవకాశాలు అంతిపుచ్చుకోవడంలో సైతం సగభాగం పంచుకున్న రోజే మహిళా సాధికారత వెల్లివిరిస్తుందనే ఆశాభావాన్ని రాధాదేవి వ్యక్తపరిచారు. ఈ సందరరేగా ఆమెను కళాశాల యాజమాన్యం జ్ఞాపిక, శాలువాతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త బోదేషావలి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాధాదేవి

టోల్‌ప్లాజా సిబ్బందిపై వైసిపి నేత దాడి

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని జాతీయ రహదారిలోని బండపల్లె టోల్‌ప్లాజా సిబ్బందిపై లక్కిరెడ్డిపల్లి పాలెం ఎంపిటిసి భర్త శివశంకర్ నాయుడు అనుచరులతో కలిసి మంగళవారం రాత్రి దాడి చేశారు. ఆపై సిబ్బందిని కులం పేరుతో దూదించినట్లు టోల్‌ప్లాజా సిబ్బంది ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ ఎల్‌వి.ప్రసాద్‌రెడ్డి తెలిపారు. శివశంకర్ నాయుడు రాయచోటిలో సినిమా చూసుకొని తిరిగి ఇంటికి వెళుతూ బండపల్లి టోల్‌ప్లాజా వద్ద తన వాహనానికి గేటు ఎత్తడం ఆలస్యమైందని తాగిన మైకంలో సిబ్బందిపై తన అనుచరులతో కలిసి దాడి చేశారని పేర్కొన్నారు. ప్రవీణ్ తలకు తీవ్ర గాయమైనట్లు చెప్పారు. ప్రవీణ్ లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో కులం పేరుతో దూషిస్తూ దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు శివశంకర్‌నాయుడుతో పాటు అతని అనుచరులు నలుగిరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

వాల్మీకిపురం ఎంపిడిపిగా సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిపురం ఎంపిడిపిగా సుధాకర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. రామసముద్రం ఎంపిడిఒగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ ఉద్యోగులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్లకు అవకాశం : కమిషనర్

ప్రజాశక్తి-రాయచోటి

కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో అన్ని సచివాలయాలలో ఇంటి పట్టణానికి సంబంధించి నారాయణరెడ్డిపల్లె లే అవుట్‌లో ఇచ్చిన పట్టాల రిజిస్ట్రేషన్ జరుగుతున్నట్లు కమిషనర్ శ్రీనివాస రావు తెలిపారు. బుధవారం పట్టణంలోని పలు సచివాలయాలలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అత్యధిక సంఖ్యలో దాదాపు 6400 మందికి ఇంటి పట్టాలు ప్రభుత్వం ఇచ్చిందని, లబ్ధిదారులకు పూర్తిగా ఉచితంగా ఈ రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా, రిజిస్ట్రేషన్ సజావుగా సాగేందుకు ప్రజలకు టోకన్లు జారీ చేసి నిర్దేశిత సమయంలో చేస్తున్నట్లు తెలిపారు. రాయచోటి సబ్ రిజిస్టర్ గురుస్వామి, టెక్నీకల్ టీమ్ సహకారంతో త్వరలో 100 శాతం పట్టాల రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తామని అన్నారు.ఆయా సచివాలయాలలో రిజిస్ట్రేషన్ ఏర్పాట్లు మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున పర్యవేక్షించారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసరావు

ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

పరిశోధన పత్ర ప్రదర్శనలో 'మిట్స్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లి

మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్-డేటా సైన్స్ విభాగానికి చెందిన రెండవ సంవత్సర విద్యార్థులు పరిశోధన పత్ర ప్రదర్శనలో ప్రతిభ కనపరిచి మూడవ, ఐదవ బహుమతులు పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. పలమనేరు సమీపంలోని మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల జాతీయ స్థాయిలో అన్వేషణ-2024 పోటీలలో జి.బిందుశ్రీ, జి.జయశ్రీ వివరించిన పరిశోధన పత్రానికి మూడవ బహుమతిగా రూ.10 వేల నగదు బహుమతి, బండి జీవిత, పి.కార్తీక్‌లకు ఐదవ బహుమతి లభించినట్లు పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, విభాగాధిపతి డాక్టర్ కుసుమ అభినందనలు తెలియజేశారు.

బిటి కళాశాలను యూనివర్సిటీ చేయడం 'సీమ'కు వరం

ప్రజాశక్తి-మదనపల్లి

రాయలసీమకే తలమానికంగా ఉన్న బిటి కళాశాలను యూనివర్సిటీగా చేయడం రాయలసీమ ప్రజలకు ఓ వరమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, వైయస్సార్ మదనపల్లి సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ అన్నారు. బుధవారం స్థానిక బిటి కళాశాలలోని అనిబీసెంట్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసెంబ్లీలో బుధవారం కళాశాలను యూనివర్సిటీగా చేస్తున్నట్లు క్యాబినెట్‌లో తీర్మానం ప్రవేశపెట్టారని ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి,అందుకు సహకరించిన ఎంపీ మిథున్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ మనూజ కిరణ్, వైస్ చైర్మన్ జింకా వెంకటాచాలపతి, నూర్ ఆజం, జడ్పిటిసి ఉదయ్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులురెడ్డి, ప్రిన్సిపల్ ఆనంద్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు ఈశ్వర్ నాయక్, రాజేష్, ఖాజా, మాజీ కౌన్సిలర్లు బాలగంగాదర్ రెడ్డి, సురేంద్ర, ఈర్ఫాన్ ఖాన్, వైసిపి నాయకులు సలీం,పసుపు పొడి రవి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అనిబీసెంట్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

పౌర హక్కుల మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రాయచోటి

50వ వసంతాల పౌరహక్కుల ఉద్యమ ప్రస్థానవంలో ఉమ్మడి కడప జిల్లా 11వ మహాసభలో జయప్రదం చేయాలని పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి అర్.రవిశంకర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ ప్లెక్సీ వద్ద కర్రపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970లలో ప్రభుత్వాలు ప్రజలపై ప్రజా ఉద్యమాలపై పాల్పడుతున్న అణచివేత చర్యలకు నిరసనగా మేధావులు ప్రజాస్వామికుల మద్దతుతో శ్రీశ్రీ అధ్యక్షతన 1973 డిసెంబర్ 23న గుంటూరులో పౌర హక్కుల సంఘం ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు మనోహర్‌రెడ్డి, కార్యదర్శి ఆర్.రవిశంకర్, ఉపాధ్యక్షులు పి.రెడ్డయ్య, సహకార దర్శి ఎం.రవిశంకర్ పాల్గొన్నారు.

'ఆదిత్య'లో వృత్తి నైపుణ్య సదస్సు

ప్రజాశక్తి-మదనపల్లి : ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం వృత్తి నైపుణ్య సదస్సు నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రెండు రోజుల పాటు సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె.సతీష్‌బాబు ఈ సదస్సులో విద్యార్థులకు ఇన్నోవేషన్ ప్రాజెక్టుల యందు శిక్షణ కల్పిస్తున్నట్లు డాక్టర్. కె.వి.వరప్రసాద్ హెడ్ ఆఫ్ ఇసిఇలు మాట్లాడారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు హార్డ్వేర్ టెక్నాలజీని ఉపయోగించుకుని భవిష్యత్తులో ముందుకెళ్లాలని వివరించారు.

జిల్లా ఓపెన్ స్కూల్స్ కో-ఆర్డినేటర్‌గా 'కొండూరు'

ప్రజాశక్తి-రాయచోటి : జిల్లా ఓపెన్ స్కూల్స్ కో-ఆర్డినేటర్‌గా రాయచోటి పట్టణంలోని డైట్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొండూరు శ్రీనివా సరాజును నియమిస్తూ రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బుధవారం అయన జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డిఇఒ శ్రీరామ్ పురుషోత్తం సమక్షంలో ఓపెన్ స్కూల్స్ కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బడి బయట పిల్లలను గుర్తించి ఓపెన్ స్కూల్స్ ద్వారా వారి నమోదు సంఖ్యను పెంచడమే కాకుండా ఉత్తీర్ణత శాతాన్ని కూడా పెంచాలన్నారు. కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఈ బాధ్యతను ఎటువంటి విమర్శలకు తావు లేకుండా అంకితభావంతో పనిచేస్తానన్నారు. అందరి సహకారంతో జిల్లాలో డ్రాప్ ఔట్స్ లేకుండా చూస్తామన్నారు.

డిఇఒ నుంచి నియామకపత్రం అందుకుంటున్న శ్రీనివాసరాజు

బాధితుడికి చెక్కును అందిస్తున్న సాయివికాస్‌రెడ్డి

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

మండల పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో నివాసమున్న పులివెల శ్రీనివాసులు కొంత కాలంగా ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండటంతో విషయం తెలుసుకున్న ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ తరుపున ముక్కా రూపానందరెడ్డి తనయుడు సాయివికాస్‌రెడ్డి రూ.30వేలు ఆర్థిక సాయం అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చేయూతనిస్తూ ఆర్థికంగా ఆదుకుంటున్నారని గ్రామస్తులు సాయివికాస్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో నాగభూషణం, సుబ్బరాయుడు రామకృష్ణ, సిహెచ్ రమణ, నాగేంద్ర, సావిత్రమ్మ బుజ్జమ్మ, నారపరెడ్డి రాజారెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ముక్కా వారి పల్లి సర్పంచ్ ఆరవ శ్రీధర్, సాలవ రమణరాజు పాల్గొన్నారు.

పుల్లంపేట ఎంపిడిఒగా నరసింహమూర్తి

ప్రజాశక్తి-పుల్లంపేట

పుల్లంపేట ఎంపిడిఒగా ఎస్.నరసింహమూర్తి బుధవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. ఈయన అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మగడ్డ ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తూ సార్వత్రిక ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో భాగంగా బదిలీపై ఇక్కడి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపిడిఒ రఘురాం కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ ఎంపిడిఒగా వెళ్లారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల నిబంధనలు పంచాయతీ కార్యదర్శులు తప్పక పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ప్రకాశం, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

నిమ్మనపల్లి ఎంపిడిఒగా మైథిలి

నిమ్మనపల్లి : నిమ్మనపల్లి ఎంపిడిఒగా బి.మైథిలి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంపిడిఒగా పనిచేస్తున్న శేషగిరిరావు ఎన్నికల బదిలీలో భాగంగా నెల్లూరుజిల్లా సంగం మండలానికి బదిలీ కాగా, కడప జిల్లా, కాశినాయన మండలంలో ఎంపిడిఒగా పనిచేస్తున్న బి.మైథిలి బదిలీపై నిమ్మనపల్లెకు వచ్చారు. పంచాయతీ కార్యదర్శులు ఆమెకు స్వాగతం పలికారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా పారదర్శకంగా చర్యలు చేపడతామని తెలిపారు.

తహాశీల్దార్‌గా శేషగిరిరావు బాధ్యతలు

తహశీల్దార్‌ను సన్మానిస్తున్న ఏపి టూరిజం డైరెక్టర్

ప్రజాశక్తి-పుల్లంపేట

ఓబులవారిపల్లి తహాశీల్దార్‌గా శేషగిరిరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలలో నిర్వహణ నేపథ్యంలో భాగంగా తిరుపతి నుంచి ఓబులవారిపల్లికి బదిలీ అయిన ట్లు తెలిపారు. నూతన తహశీల్దార్‌ను ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ముక్కా రూపేష్‌రెడ్డిలు దుశ్శాలువాతో సత్కరిం చారు. ఇక్కడ తహశీల్దార్‌గా ఉన్న పుల్లారెడ్డిని సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సత్యసాయిజిల్లాకు బదిలీ చేశారు. కార్యక్రమంలో కొర్లకుంట ఎంపిటిసి రోహిణి కుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ ముక్కా రూపేష్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ మెంబర్ మౌలానా, సుధాకర్ నాయుడు, గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

నేడు రామాపురం మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-రామాపురం

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం ఉదయం 10 గంటలకు మండల అధ్యక్షులు గడికోట విజయలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ప్రభాకర్ తెలిపారు. ఈ సమావేశానికి మండల శాఖ అధికారులు, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు,సర్పంచ్‌లు హాజరుకావాలని ఆయన కోరారు.

ఎస్ఐను కలిసిన టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి-సుండుపల్లి

సుండుపల్లె ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌కెఎం హుస్సేన్‌ను జనసేనపార్టీ నాయకులు రామ్ శ్రీనివాస్,టిడిపి నాయకులు మేకల మహబూబ్ బాషాలు కలిసి దుశ్శాలువా ఘనంగా సత్కరించారు. మండలంలో శాంతి భద్రతల పరి రక్షణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దామో దర నాయు డు, మాజీ ఎంపిటిసి నంద్యాల రామయ్య, యర్రంరెడ్డి, రాజన్న, రమ ణయ్య, చిన్నప్ప, డీలర్ బండి రమణ, చిన్నరాజు, రవీంద్ర, ఎన్ఆర్ఐ వెంకటయ్య పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకల్లో 'యల్లటూరు'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

శ్రీనివాసరాజుకు కేక్ తినిపిస్తున్న యల్లటూరు

పట్టణ సమీపంలోని మన్నూరులోని జన సేన పార్టీ కార్యాలయం యల్ల టూరు భవన్ లో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి కడిమెళ్ల శ్రీని వాసరాజు పుట్టినరోజు వేడు కలు రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ముందుగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి విజయానికి కృషి చేద్దామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయ కులు శింగంశెట్టి నరేంద్ర, మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, కటారు బాబు, పి.వి.ఆర్ కుమార్, నారదాసు రామచంద్ర, శంకర్ రాజు, రాజా ఆచారి ,రాజేష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, L.R.PALLI
O.S.No. 86/2023

ఆర్.రంగప్పనాయుడు, S/o లేట్ రామన్న @ రామప్పనాయుడు, వయస్సు 77 సంగలు, వ్యవసాయం వలన జీవనం, సాకిన్ నాయినివారిపల్లె, గాలివీడు మండలం, అన్నమయ్య జిల్లా. ...వాది

మరియు

D4) కొండ్రెడ్డి పూజిత, D/o చిన్నప్పరెడ్డి, వయస్సు 32 సంగలు, ఎం.జి.గ్రాండ్ హోటల్, మదనపల్లి రోడ్డు, రాయచోటి మండలం, అన్నమయ్య జిల్లా. ...4వ ప్రతివాది

నోటీసు

పై నెంబరు యొక్క దావా నందు వాది 4వ ప్రతివాది అయిన మీ మీద కూడా పార్టీషన్ దారా దాఖలు చేసియున్నాడు. అందువలన మీరు సదరు కోర్టుకు ఈ దినం అనగా 1.3.2024వ తేదీన మీరు స్వయంగా గాని, మరియు వకీలు ద్వారా గాని సదరు కోర్టుకు హాజరై ఉగ10.30 గంగలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షంగా తీర్మానించబడును.

వి.సి.రెడ్డెప్ప రెడ్డి
Advocate for Plaintiff,
రాయచోటి

పేరు మార్పు

అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం దండ్లోపల్లి గ్రామం డోర్ నెంబర్ 1-7ఎ కాపు రస్తులు బత్వాల సుబ్బయ్య గారి కుమారుడనైన బత్వాల వెంకటేశ్వర్లు అను నేను ఈ దినం నుండి బత్తల వెంకటేషు తండ్రి బత్తల సుబ్బయ్యగా పేరు మార్చుకున్నాను.

పేరు మార్పు

అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం దండ్లోపల్లి గ్రామం డోర్ నెంబర్ 1-7ఎ కాపు రస్తులు బత్వాల వెంకటేశ్వర్లు గారి భార్యనైన బత్వాల రమణమ్మ అను నేను ఈ దినం నుండి బత్తల రమణమ్మ భర్త బత్తల వెంకటేషు గా పేరు మార్చుకున్నాను.

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్‌లో సాంకేతిక సమస్యలు

- సమయపాలన పాటించని ఉద్యోగులు
- పడిగాపులు కాస్తున్న లబ్ధిదారులు

ప్రజాశక్తి-పుల్లంపేట

సచివాలయం దగ్గర వేచి ఉన్న మహిళలు

మండల పరిధిలోని అన్ని సచివాలయాల్లో జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కోసం లబ్ధిదారులు సచి వాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. సర్వర్, బయోమెట్రిక్ డివైస్‌లు, ఇతర సాంకేతిక కారణాలతో రిజిస్ట్రేషన్లు నత్త నడకన సాగుతున్నాయి. రిజిస్ట్రేషన్‌ల కోసం రోజుల తరబడి సచివాలయాలు చుట్టూ తిరుగుతున్నామని మహి ళలు వాపోతున్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయి సన్నద్ధత లేకుండానే ఈ ప్రక్రియను చేపట్టడంతో లబ్ధిదారులు ఆగ్రహం చేస్తున్నారు. మహిళలు ఉదయం సచివాలయం వద్దకు వచ్చి సాయంత్రం వరకు పడిగాపులు కాసిన కూడా రిజిస్ట్రేషన్ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ కూలీలైన మహిళలు పనులు మానుకొని సచివాలయాల చుట్టూ తిరుగుతున్నా రిజిస్ట్రేషన్ పూర్తి కావడం లేదని మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇద్దరు ముగ్గురు లబ్దిదారులకు మాత్రమే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని తెలుపుతున్నారు. సాయంత్రం వరకు నిరీక్షించి మరొక రోజు రాక తప్పడం లేదని మహిళలు వాపోతున్నారు. దీనికి తోడు మండల పరిధిలోని కొందరు అధికారులు సరైన సమయానికి సచివాలయానికి రాకపోవడం కూడా రిజిస్ట్రేషన్ల కష్టాల్లో భాగమని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు : జెసి

అధికారులకు సూచనలు ఇస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి-కలకడ

రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నడిమిచర్ల పంచాయతీలో ఉన్న 44,45 పోలింగ్ బూత్‌లను, కోన పంచాయతీలో 46,47 పోలింగ్ బూత్‌లను, గంగిరెడ్డిగారిపల్లి 48వ పోలింగ్ బూత్‌ను, గుడిబండ పంచాయతీలో 49,50 పోలింగ్ స్టేషన్లను జెసి తనిఖీ చేసినట్లు తహశీల్దార్ ప్రదీప్ తెలిపారు. పోలింగ్ స్టేషన్లో పరిశుభ్రతగా ఉంచాలని, గదులకు రంగులు వేయించాలని, శిథిల అవస్థలో ఉన్న భవనాలను మార్చి వేరే ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని, వృద్ధులు ఓటు హక్కువినియోగించుకునేందుకు ర్యాంపులు లేని చోట ర్యాంపులు ఏర్పాటు చేయాలని సలహాలు ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి, ఎంఇఒ మునీంద్రనాయక్, మండల స్థాయి అధికారులు, సెక్టర్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది విఆర్‌ఒలు, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

జగనన్న ఆరోగ్యసురక్షలో పాల్గొన్న కమిషనర్, వైద్యసిబ్బంది

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని తాకాటంవారిపల్లి సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనం మాట్లా డుతూ ప్రజలందరికీ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్షను ఏర్పాటు చేశారని అన్నారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలను ఇంటి దగ్గర పరిష్కరించడంలో ప్రభుత్వం మొదటి స్థానంలో ఉందన్నారు. తల్లి గర్భంలో శిశువు దగ్గర నుంచే సరియైన పౌష్టిక ఆహారాన్ని అందించడంలో, ఆరోగ్యశ్రీ కార్డులను ఐదు లక్షల నుంచి 25 లక్షల పెంచి నిరుపేద కుటుంబంలో జీవిస్తున్న పేద ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ఆశా వర్కర్లు మన ఇంటి దగ్గరే వచ్చి సేవలను అందించడంలో ఎల్లవేళలా ముందుంటారని అన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ మేనేజర్ రమాదేవి, ఆర్ఐ శ్రీనివాసులు, డాక్టర్ శంకర్, కన్వీనర్లు చాంద్ బాషా, అంజమ్మ, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించండి : పీడీ

సరుకుల నాణ్యత పరిశీలిస్తున్న పీడీ శశికళ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని మహిళ శిశు సంక్షేమ శాఖ పీడీ శశికళ పేర్కొన్నారు. బుధవారం స్థానిక బాలసదనం, మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బాలసదనంలో వంట సరుకులు నాణ్యత, వంట, వంటగది, వసతి గదులను ఆమె పరిశీలించారు. బాలసదనంలో అతి తక్కువ మంది పిల్లలు ఉన్నారని ప్రభుత్వము వంద సీట్లు మంజూరు చేసిందని, పిల్లల ప్రవేశాలను పెంచాలని పేర్కొన్నారు. జూన్, జూలై మాసాలలో తల్లిదండ్రులు లేని పిల్లలను ప్రతి అంగన్వాడీ కార్యకర్త బాలసదనంలో చేర్పించాలని సూచించారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు కార్యాలయంలో రికార్డులు పరిశీలించి అంగన్వాడీ సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారుజ ఆధార్ సీడింగ్ పిల్లల ఎదుగుదల నమోదు కచ్చితంగా రికార్డు చేయాలని పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాలకు చెందిన 52 అంగన్వాడీ కేంద్రాల్లో నాడు-నేడు కింద మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం నుంచి మంజూరు లభించిందని వాటికి సంబంధించి బ్యాంకు ఖాతాలు తెరవాలని అంగన్వాడీ కార్యకర్తలను ఆదేశించారు.కార్యక్రమంలో డిసిపిఒవినోద్, సిడిపిఒ పద్మావతి, బాలసదనం సూపర్వైజర్ చెల్లెమ్మ , సూపర్వైజర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎపిఒలు

ఉపాధి కూలీల సంఖ్యను పెంచండి

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని 17 గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులలో కూలీల సంఖ్యను పెంచాలని ఎపిఒలు రామచంద్ర, హరి పేర్కొన్నారు. బుధవారం ఉపాధి కార్యాలయంలో టిఎ, ఎఫ్ఎలతో ఇసి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలో1010 మంది కూలీలు పని చేస్తున్నారని వారి కూలీ రేటు రూ.272 ఉందన్నారు. కూలీల సంఖ్యను పెంచాలని, హార్టికల్చర్, హౌసింగ్ బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో టిఎలు మల్లికార్జున, శివకుమార్, బాలాజీ, పురుషోత్తమరెడ్డి, శివశంకర్ బాబు, ఖాదర్‌బాషా, ఎఫ్ఎలు సునీత పాల్గొన్నారు. **వీరబల్లి:** ప్రతి ఉపాధి కూలికి వందరోజుల పని కల్పించాలని ఎపిడి రెడ్డప్పనాయుడు పేర్కొన్నారు. మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలోఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ వంద రోజులు ఉపాధి తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. బిల్లులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధిలో అవకత వకులకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. పనులు చేసే సమయంలో సిబ్బంది పర్యవేక్షించాలన్నారు.కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్ర రెడ్డి, ఎపిఒ నాగ రాజ్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

కులగణన సర్వేను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలో చేపట్టిన కుల గణన సర్వే వేగవంతం చేసి వంద శాతంపూర్తి చేసేందుకు కృషి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ స్కందప్ప పేర్కొన్నారు. బుదవారం ఎంపిడిఒ కార్యాలయంలో సచివాలయ ఉద్యో గులతో కులగణనపై సమీక్ష చేశారు. వాలంటీర్ల సహకారంతో ఇంటింటికి వెళ్లి పూర్తి సమాచారంతో కుల గణన యాప్‌లో పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. అనంతరం వైద్య సిబ్బందితో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 9న జరిగే డివార్మింగ్ డే కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య సిబ్బంది విజయవంతం చేయాలని అన్నారు. ఈ సంద ర్భంగా డాక్టర్ మాట్లాడుత 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ కడుపులో నులిపురుగులు నివారించేందుకు డి వార్మింగ్ డే రోజు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. భోజనం తరువాత విద్యార్థులచే ఆ మాత్రలు మింగిచాల న్నారు. నులిపు రుగుల నివారణతోనే పిల్లలలో ఎదుగుదల ఉంటుందన్నారు. జీర్ణ ప్రక్రియ సజావుగా సాగుతుం దన్నారు. డి వార్మింగ్‌డే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఇఒ త్యాగరాజు, ఎఒ ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

ములకలచెరువు తహాశీల్దార్‌గా అనిల్‌కుమార్

ప్రజాశక్తి-ములకలచెరువు

ములకలచెరువు తహశీల్దార్‌గా అనిల్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల నియమాళిలలో భాగంగా అనంతపురం జిల్లా, వజ్రకరూర్ తహశీల్దార్‌గా పనిచేస్తున్న అనిల్‌కుమార్‌బదిలీపై ములకలచెరువుకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు కడప జిల్లా, కొండాపురంకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపడుతానని అన్నారు. అనంతరం ములకలచెరువు, సోంపల్లి, నాయుని చెరువుపల్లి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.

ఓటరు జాబితాలో తప్పుల్లేకుండా చూడాలి

వీరబల్లి : మండలంలో ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలని ఇన్‌ఛార్జి తహశీల్దార్ వెంకట నారాయణ స్వామి అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో జరిగే సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికి తిరిగి మృతి చెందిన డబుల్ ఎంట్రీలు, అనర్హుత ఉన్న వారి ఓట్లు తప్పక తొలగించాలని సూచించారు. అలా తొలగించిన వారిపై వేటు తప్పదని బిఎల్‌ఒను హెచ్చరించారు. ఏ కేంద్రంలో ఇలాంటి తప్పులు వచ్చినా వారిపై చర్యలు తప్పమన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ గోపి బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు

ప్రజాశక్తి-చిట్వేలి

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి వెలువడుతున్న పొగ

మండల కేంద్రంలోని స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం సమయంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ రావడంతో మొదట ఏసికి మంటలు చెలరేగి పక్కనే ఉన్న కంప్యూటర్లు, ఫర్నిచర్, ఇన్వర్టర్లు, బ్యాటరీలు దగ్ధమయ్యాయి. అప్ర మత్తమైన స్థానికులు, సిబ్బంది మంట లను పక్కన గదులకు వ్యాపించకుండా అదుపు చేశారు. అప్పటికే ఆఫీసు పూర్తిగా పొగతో నిండిపోయింది.ఎంతో విలువైన రికార్డులు భద్రపరచిన గదికి ఎలాంటి ప్రమాదానికి గురి కాకపోవడంతో సిబ్బంది ఊపిరి పీల్చుకు న్నారు. అనం తరం అగ్నిమాపక సిబ్బంది మంటలు చెలరేగకుండా పూర్తిగా అదుపు చేశారు.

పేరు మార్పు

లోది నసీమున్నిసా అను నేను నా పేరు మార్చుకుంటున్నాను. భర్త పఠాన్ మున్నా ఖాన్, మా ఇంటి నెంబర్ 31-104-4, అలిమాబాద్ వీధి, రాయచోటి పట్టణం, అన్నమయ్య జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో నివాసం ఉంటున్నాను. నేను ఇప్పటి వరకు లోది నసీమున్నిసా (పాత పేరు) గా వాడుకలో ఉన్న నా పేరును పఠాన్ నసీమున్ ఖానం (కొత్త పేరు) గా మార్చుకున్నాను. ఇకనుండి నా పేరు పఠాన్ నసీమున్ ఖానం గమనించగలరు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఒ-2 జయచంద్ర

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి-రామపురం

మార్చిలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఎంఇఒ-2 జయచంద్ర అన్నారు. మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల తరపున వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివే దానికన్నా ఇష్టపడి చదువుతేనే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను అందించారని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు బాల బాలికలు ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్.కె.ఎండి అప్రోచ్‌బేగం, పాఠశాల ఛైర్మన్ ధర్మారెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వరప్రసాద్, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాలుగు వరుసల రోడ్డు ఏర్పాటైనా..

తప్పని ట్రాఫిక్ కష్టాలు

ప్రజాశక్తి-గాలివీడు

రోడ్డుపై పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలు

మండల కేంద్రమైన గాలివీడులో గేటు నుంచి పక్కీరారెడ్డిగారిపల్లి దిగువ భాగం వరకు నాలుగు లైన్ల సిసి రోడ్ ఏర్పాటు చేశారు. మధ్యలో బారికేడ్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఇంత చేసినా కూడా ట్రాఫిక్ కష్టాలు మాత్రం తీరలేదు. రెండు లైన్ల సిసి రోడ్డులో ఒక వరుసలో మాత్రమే వాహనాలు పోతున్నాయి. మరో దారిలో ద్విచక్ర వాహ నాలు, ఆటోలకు పార్కింగ్ స్థలం ఏర్పాటైంది. నాలుగు లైన్ల సిసి రోడ్లులో రెండు వైపులా వాహనం వచ్చి పోవడానికి మాత్రమే ఉన్నాయి తప్ప మిగతా స్థలమంతా కూడా ద్విచక్ర వాహనాల పార్కింగ్ స్టాండ్‌గా మారిపోయింది. దుకాణా ల్లోకి పోవాలన్నా కూడా స్థలం లేకుండా పోయే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. సమస్యపై అధికారులు దృష్టి పెట్టి గేటు నుంచి బస్టాండ్ వరకు ద్విచక్ర వాహనాల పార్కింగ్ స్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

క్రైం కార్నర్

నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

నాటుసారా విక్ర యస్థావరంపై బుధవారం నిమ్మనపల్లి పోలీసులు దాడులు నిర్వహించారు. సారా విక్ర యిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సి.లోకేష్‌రెడ్డి తెలిపారు. బుధవారం రెడ్డివారిపల్లి పంచాయతీ సోమానుపల్లి కాలనికి చెందిన తుపాకుల శ్రీరాములు గ్రామానికి సమీపంలో నాటుసారా విక్రయిస్తుండగా సమాచారం అందడంతో తన సిబ్బందితో కలిసి దాడులు చేసి అతని వద్ద నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాటు సారా విక్రయిస్తూ పట్టుబడ్డ నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపి నట్లు తెలిపారు. మండలంలో నాటుసార తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమండ్యంలో పది లీటర్లు..

పెద్దమండ్యం : మండలంలోని దిగువపల్లి పంచాయితీ పరిధిలోగల వడ్డీవంక తాండ పరిసర ప్రాంతాల్లో నాకాబంది నిర్వహించి లక్ష్మణ్‌నాయక్ అనే వ్యక్తి నుం పది లీటర్ల స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ తరలించిన ఎస్ఐ వెంకటేష్ పేర్కొన్నారు. మండలంలో నాటుసారా, పేకాట, కోడిపందెలు పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేచినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఖాన్ పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

చంద్రశేఖర్(ఫైల్ ఫొటో)

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన సంఘటన బుధవారం రాయచోటి పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక వెంకటేశ్వరవీధి, కొత్తపేటకు చెందిన మతిస మితం లేని కృష్ణమూర్తి చంద్రశేఖరన్(63) ఈ నెల 6న ఇంటిలో ఎవ్వరికి చెప్పకుండా వెళ్లి తిరిగి రాలేదన్నారు. బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదని, కుటుంబీకులు బుధవారంపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని అన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలి పారు. అచూకీ తెలిస్తే రాయచోటి పోలీస్ స్టేషన్‌కు లేదా 9121100560 నంబర్‌కు సమాచారమివ్వాలని ఎస్ఐ భక్తవత్సలం తెలిపారు.

భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

భర్త వేధింపులు తాళలేక ఓ వివాహిత తన ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనమండల పరిధిలోని దూలవారిపల్లిలో చోటు చేసుకుంది.అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు..భర్త సురేష్ ప్రతి రోజూ మద్యం తాగి వచ్చి అదనపు కట్నం కోసం భార్య పవిత్రను వేధించే వాడని, భర్త పెట్టే వేధింపులు భరించలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పరిశీ లించి శవపరీక్ష నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మృతురాలికి ఐదేళ్ల కుమారుడు ఉన్నాడని, భర్త సురేష్‌తో పాటు అతని తల్లిపై వరకట్నం వేధింపుల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-ములకలచెరువు

అక్రమంగా మద్యాన్ని అమ్ముతున్న వ్యక్తిని బుధవారం ములకలచెరువు పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ తిప్పేస్వామి, ఎఎస్ఐ నజీర్ అహ్మద్ కథనం మేరకు.. ములకలచెరువు మండలం బురకాయలకోట కు చెందిన నరవల భాషా కుమారుడు నరవల బావాజీ బురకాయలకోట హైవే రోడ్డు వద్ద మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలిసి అదుపు లోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ దాడిలో బాబాజీ వద్ద నుంచి ఎనిమిది మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఉద్యోగికి గాయాలు

ప్రజాశక్తి-కలకడ

రోడ్డు ప్రమాదంలో సచివాలయం ఉద్యోగికి తీవ్ర గాయాలు అయ్యాయి. మండలంలోని కె.దొడ్డిపల్లి సచివాలయంలో వెటర్నరి అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మోహన్‌బాబు విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో బాటవారిపల్లి పంచాయతీ స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో ముందు వెళుతున్న లారీని వెనుక వైపు నుంచి తాను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనంతో ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో మోహన్ బాబుకు బలమైన రక్త గాయాలు కావడంతో అతనిని కలకడ 108 వాహనం సిబ్బంది పైలట్ శ్రీనివాసులు, ఇఎంటి యోగానందరెడ్డిలు మోహన్ బాబును పీలేరు ఆస్పత్రికి చికిత్స చేయించారు.అక్కడనుండి మెరుగని చికిత్స కోసం తిరుపతి వైద్యశాలకు తరలించినట్లు సమాచారం.